నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

గురువారం 7 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 7, 2023 | MEDAK | పేజీలు : 8 PAGES




చింతమడక గ్రామస్తులకు నమస్కరిస్తున్న గులాబీ అధినేత కేసీఆర్

# అందరివాడు అంబేద్కర్

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా వర్ధంతి
- చిత్రపటాలు, విగ్రహాలకు నివాళి
- పెద్ద ఎత్తున పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

-లోపలి పేజీల్లో..



పటాన్‌చెరు పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తదితరులు



సిద్దిపేటరూరల్: ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో చింతమడక గ్రామస్తులు

# ఉద్విగ్న క్షణం

- గులాబీ దళపతిని చూసేందుకు కదిలిన చింతమడక గ్రామస్తులు
- మార్మోగిన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రం
- తొమ్మిది బస్సుల్లో వెళ్లిన 540 మంది
- పెద్ద ఎత్తున జై కేసీఆర్ ..జైజై కేసీఆర్ నినాదాలు

8

**గులాబీ అధినేత కేసీఆర్ ఉంటున్న** మర్కూక్ మండలం ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామస్తులు 540 మంది తొమ్మిది బస్సుల్లో కేసీఆర్‌ను కలిసేందుకు తరలివెళ్లారు. ప్రజలను చూసిన ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. సొంత గ్రామస్తులను చూసిన కేసీఆర్ చేతులెత్తి అభివాదం చేశారు. జై కేసీఆర్.. జై బీఆర్ఎస్ అంటూ జనం పెద్దఎత్తున నినాదాలు చేశారు.

- సిద్దిపేటరూరల్ / మర్కూక్, డిసెంబర్ 6



మధ్యపేజీల్లో..

# కల్యాణం.. వైభోగం

## ఆనంద రాగాల శుభయోగం

- బుధవారం నుంచి పెండ్లి ముహూర్తాలు షురూ..
- ఆరు నెలలపాటు ఇక వెడ్డింగ్ సీజనే
- పెండ్లిబాజాల నుంచి ఫొటో షూట్ వరకు ఊరూరా సందడే సందడి

# మిగ్‌జాం దడ

- సిద్దిపేట జిల్లాలో 1,93,206 మెట్రిక్ టన్నులు, మెదక్ జిల్లాలో 2,89,389 మెట్రిక్ టన్నులు, సంగారెడ్డి జిల్లాలో 1,44,393 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- ఎక్కువశాతం ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్న అన్నదాతలు
- తుఫాన్ ప్రభావంతో ఆందోళనలో కర్షకులు

మధ్యపేజీల్లో..



సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో ధాన్యం పై కప్పిన టార్పాలిన్ కవర్లు

## ధాన్యాన్ని అమ్ముకుంటున్న రైతులు

కొనుగోలు కేంద్రాల్లో నిదానంగా ధాన్యం కొనుగోళ్లు



సిద్దిపేట పత్తి మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు

**బంగాళాఖాతంలో ఏర్పడిన మిగ్‌జాం** తుఫాన్ ప్రభావం ఉమ్మడి జిల్లాపై పడింది. రెండుమూడు రోజుల నుంచి మోస్తరు వర్షాలు పడుతున్నాయి. అకాల వర్షం, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో జాప్యం జరుగుతోంది. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. ధాన్యం మొదటి రకానికి క్వింటాల్ రూ. 2,203, సాధారణ రకానికి క్వింటాల్ రూ. 2,183 ప్రభుత్వం ధర నిర్ణయించింది. సిద్దిపేట జిల్లాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 417 కేంద్రాలను ఏర్పాటు చేసి 1,93,206 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. మెదక్ జిల్లాలో 402 కేంద్రాల్లో 2,89,389 మెట్రిక్ టన్నులు, సంగారెడ్డి జిల్లాలో 198 కేంద్రాల్లో 1,44,393 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. వర్షానికి ధాన్యంతోపాటు పత్తి, ఇతర పంటలకు నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

- సిద్దిపేట, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)